క్లుప్తంగా

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: సైబర్ మోసాలపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా శనివారం స్థానిక గంగానగర్‌లోని సింగరేణి మిలీనియం క్వార్టర్లలో సైబర్ నేరాలపై కార్మిక కుటుంబాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా డయల్ 100కు కాల్‌చేసి వెంటనే పోలీసుశాఖకు సమాచారం తెలియజేయాలన్నారు. తమ ఏరియాల్లో సీసీకెమెరా ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమన్నారు. ఎస్సైలు, పోలీసులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతు



దస్తు పోయిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని శ్రీఆదివరాహస్వామి ఆలయానికి వెళ్లే దారిలో శనివారం డస్టు పోయించి చదును చేయించారు. ఆదివరాహస్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు దారి కష్టాలు అనే కథనం సాక్షిలో ప్రచురితమైంది. స్పందించిన ఆలయ ఈవో కాంతరెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి ఆరిఫోద్దిన్, ఎంపీడీవో సురేశ్ లారీలతో క్రషర్ల వద్ద నుంచి డస్టు తీసుకొచ్చి పోయించి ట్రాక్టర్‌తో చదును చేయించారు. భక్తులు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంథని డీఎల్‌పీవో కొమ్మెర సతీశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీరోజు గ్రామాల్లో చెత్తను తొలగించి మురికి కాల్వలు, హెడ్ ఓటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో సురేశ్, ఎంపీవో భాస్కర్, కార్యదర్శి ప్రసాద్, కారోబార్ భీమరాజు ఉన్నారు.

గురుకుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దళిత సంఘాల నాయకులు కలెక్టర్ కోయ శ్రీహర్షకు శనివారం వినతిపత్రం అందజేశారు. నాయకుడు కనుకుంట్ల రమేశ్ మాట్లాడుతూ స్థానిక సప్తగిరి కాలనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. హాస్టల్ పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో దోమలు, ఈగలతో విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారన్నారు. గురుకులాలకు వెళ్లే మట్టి రోడ్డు ఇటీవల కురుస్తున్న వర్షాలకు బురదమయమై ప్రమాదాలు కూడా జరిగాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మద్దెల దినేశ్, ఈదునూరి నర్సింగ్, రాంచందర్, గౌస్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

గోదావరిఖనిటౌన్: కోల్‌కతాలో డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక భాస్కరరావు భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ రమేశ్, సంగె రాహుల్, ఆవునూరి అరవింద్, గొడిసెల ప్రణీత్, ఎల్కలపల్లి వెంకటసాయి, గాజుల కృష్ణ, మంథని శ్రీకాంత్, నాని పాల్గొన్నారు.

రాజలింగయ్య సంతాప సభ

మంథని: ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక రంగాల్లో విశిష్ట సేవలందించిన దొంతుల రాజలింగయ్య ధన్యజీవి అని వక్తలు కొనియాడారు. మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో శనివారం రాజలింగయ్య సంతాప సభ నిర్వహించారు. అనేక మందిని ఆధ్యాత్మికం వైపు నడిపించారని, అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థి యువత ఆధ్వర్యంలో స్మారక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విద్యార్థి యువత వ్యవస్థాపకుడు కొండేల మారుతి తెలిపారు. సత్యనారాయణ, విజయ్ కుమార్, శ్రీనివాస్, మారుతి, వివేక్ ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో వైద్యుల నిరసన



గోదావరిఖని: నిరసన తెలుపుతున్న వైద్యులు



రామగుండం: నిరసనలో పీహెచ్‌సీ సిబ్బంది



మంథని: నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది



జూలపల్లి: న్యూ బ్రిలియంట్ విద్యార్థులు..



రామగిరి: బేగంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద..



ముత్తారం ఆసుపత్రి ఎదుట..

గోదావరిఖని: కోల్‌కతాలో పీజీ ట్రైనీ డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆసుపత్రి ఏసీఎంవో కిరణ్‌రాజ్‌కుమార్ మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది, స్టాఫ్‌నర్స్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని: కోల్‌కతాలో మహిళా డాక్టర్‌పై హత్యాచారాన్ని నిరసిస్తూ మంథని సామాజిక వైద్యశాలలో వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి ఆస్పత్రి ఎదుట నిరసన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆమోదిత ప్రైవేటు ఆస్పత్రులు ఓపీ సేవలు నిలిపివేశాయి.

జూలపల్లి: మండల కేంద్రంలోని న్యూ బ్రిలియంట్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక మందోట వద్ద గల వివేకానందుని విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేసి కొవ్వొత్తులతో సంతాపం తెలిపారు. పాఠశాల కరస్పాండెంటు కొండ సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామగుండం: రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక కార్పొరేటర్ ముదాం శ్రీనివాస్ సంఘీభావం ప్రకటించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వప్నలత, డాక్టర్ తిరుమల, భువనేశ్వరి, నాగభూషణం, శ్రీనివాస్, మేరీ, ఊర కృష్ణ ఉన్నారు.

రామగిరి: బేగంపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మండల వైద్యాధికారి ప్రదీప్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

ప్రభుత్వ వైద్యుల నిరసన

ముత్తారం: ముత్తారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు.

హరీశ్‌రావు రాజీనామా చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్: రుణమాఫీపై సవాల్ విసిరిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు డిమాండ్ చేశారు. పట్టణంలో రైతులు రుణమాఫీ సంబరాలు చేయగా ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులందరికీ రుణమాఫీ చేశామని త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించినట్లు వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్మన్ బిరుదు సమత, కల్లెపెల్లి జానీ, తిరుపతి, రమేశ్, రాజలింగం, తిరుపతి, నిసాద్, రఫీక్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

సుల్తానాబాద్: నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సుల్తానాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 238 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, తహసీల్దారు మధుసూదన్ రెడ్డి, జెడ్పీటీసీ మినుపాల స్వరూపరాణి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో ఇటీవల గీట్ల వెంకటరెడ్డి, ఐరెడ్డి రాజిరెడ్డి మృతిచెందారు. కాగా వారి కుటుంబాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు శనివారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పొత్కపల్లి సింగిల్‌విండో మాజీచైర్మన్ గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్, మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య, దేవిడి శ్యాంరెడ్డి, పాకాల కరుణాకర్‌రెడ్డి, బైరి సంతోష్ తదితరులు ఉన్నారు.

క్వార్టర్ల కూల్చివేత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం క్వార్టర్ల కూల్చివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బాధితపక్ష నేత తోట వేణు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వార్టర్ల పిటిషన్‌పై సింగరేణి దుష్ప్రచారం చేయడం తగదని, క్వార్టర్ల పిటిషన్‌పై హైకోర్టు సానుకూలంగా స్పందించిందన్నారు. నిష్పక్షపాత ప్రక్రియ కోసం తహసీల్దార్ రిపోర్టు రద్దు చేసి జూనియర్ సివిల్ జడ్జిని నియమించినట్లు పేర్కొన్నారు. రోడ్ల వెడల్పుపై సింగరేణి సాగదీత ధోరణి మానుకోవాలన్నారు. కూల్చిన క్వార్టర్ల స్థానంలో ఎందుకు రోడ్డు వెడల్పు చేయడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు పోచంపల్లి శ్రీను, జెర్సన్ రాజు, వెంకటేశ్, రవితేజ, సాగర్, పార్థసారథి, శ్రీనివాస్, జావిద్, పోతరాజు, భాస్కర్ ఉన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

ధర్మారం: అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధర్మారం మండలం మేడారం మాజీ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మిట్ట తిరుపతిని శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మండలంలోని రామయ్యపల్లికి చెందిన గ్రామశాఖ బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు కాల్వ నర్సింగం ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నాయకులు పెంచాల రాజేశం, వెంకటస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళి



నివాళి అర్పిస్తున్న క్రికెట్ టీం సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: కోల్‌కతాలోని ఓ ఆసుపత్రి వైద్యురాలిని అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం యైటింక్లయిన్‌కాలనీ శివాజీ యూత్ క్రికెట్ టీం సభ్యులు కాలనీలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో నివాళి అర్పించారు.

బంద్ విజయవంతం



నిరసన తెలుపుతున్న ఐక్యవేదిక నాయకులు

మంథని: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ మంథనిలో విజయవంతమైంది. వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ పాటించాయి.

అమ్మవారి శోభాయాత్ర



యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలోని సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకల్లో భాగంగా శనివారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఆలయంలో మాంగీలాల్ అనే భక్తుడు భక్తులకు అన్నదానం చేశారు.

- **వృద్ధాశ్రమం తనిఖీ**

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లి ఈశ్వరకృప వృద్ధాశ్రమాన్ని శనివారం జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్ సందర్శించి తనిఖీ చేశారు. ఆశ్రమ అధ్యక్షుడు స్వామి, డైరెక్టర్ సత్తయ్య, మాధవరెడ్డి, గీతారాణి, వెంకటయ్య, సత్యనారాయణ, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

- **తాగునీటి సరఫరాలో అంతరాయం**

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం హెలిప్యాడ్ వాటర్ ట్యాంక్ పరిధి తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్ మరమ్మతు కారణంగా రెండురోజుల పాటు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రామగుండం మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణానగర్, నర్రాశాలపల్లె, మల్కాపూర్, న్యూపోరట్‌పల్లి, జంగాలపల్లెతో పాటు తదితర ప్రాంతాల్లో రెండురోజుల పాటు నల్లాల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

మంథని: మంథనిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్, పెంజేరుకట్ట, దొంతులవాడ, మందాట, సుభాష్‌నగర్, నడివీధి, పోచమ్మవాడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

- **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

ముత్తారం: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 67 సీఎంఆర్‌ఎఫ్, 14 కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం మంత్రి శ్రీధర్‌బాబు సహాయకుడు చంద్రశేఖర్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.

- **లక్కారంలో మెడికల్ క్యాంపు**

ముత్తారం: మండలంలోని లక్కారంలో శనివారం మండల వైద్యాధికారి అమరేందర్‌రావు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహంచారు. హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్, హెల్త్ నర్స్ గ్రేసీమణి, ఎంఎల్‌హెచ్‌పీలు దీప్తి, లావణ్య, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఏఎన్‌ఎం పుష్పలత పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

- **ఉద్యోగులకు భద్రత కల్పించాలి**

పెద్దపల్లిరూరల్: వైద్యశాఖలో పనిచేసే మహిళా ఉద్యోగుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు నారగోని, నాయకులు రాజేశ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో శనివారం మాట్లాడారు. కోల్‌కతా ఘటన పునరావృతం కాకుండా చూడాలన్నారు.

- **మండలస్థాయి క్రీడాపోటీలు**

కాల్వశ్రీరాంపూర్: ఈనెల 21 నుంచి 23 వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి మహేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 నుంచి 17ఏళ్ల లోపు బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. వివరాలకు బండి కుమారస్వామి 92476 83220 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

- **టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ**

పాలకుర్తి: బసంత్‌నగర్ సమీపంలోని కన్నాల టోల్‌ప్లాజా వద్ద ఎస్సై ఆర్.స్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పూర్తిస్థాయిలో పత్రాలు లేనివారికి, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన వారిపై కేసు నమోదు చేశారు.

- **గ్రామపంచాయతీ భవనం నిర్మించాలి**

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు తువ్వ సతీశ్‌యాదవ్ శనివారం ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షకు బసంత్‌నగర్ మాజీ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాలరావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి పాత రవీందర్ మద్దతు ప్రకటించారు. గ్రామస్తులు నిమ్మరసం ఇచ్చి సతీశ్‌ను దీక్ష విరమింపజేశారు.

- **విశ్వేశ్వరాలయంలో విశేష పూజలు**

రామగుండం: అబాది రామగుండంలోని శ్రీకాశీ విశ్వేశ్వరాలయంలో శ్రావణమాస శనివారం పురస్కరించుకొని లగున్యాస పూజలు నిర్వహించారు.

- **వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి**

ధర్మారం: గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుష్మిత కోరారు. మండలంలోని చామనపల్లి, లంబాడితండాబి గ్రామాల్లో శనివారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ధర్మారం మండల కేంద్రంలోని బీసీ వసతి గృహం, కేజీబీవీ విద్యాలయం, మినీ గురుకులం విద్యాలయాల్లో దోమల నివారణకు ద్రావణాన్ని పిచికారీ చేశారు.

- **మృతుని కుటుంబానికి పరామర్శ**

జూలపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ రాధ భర్త రేచవేని శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మృతుడి శనివారం కుటుంబాన్ని పరామర్శించారు.

- **పరామర్శ**

ఎలిగేడు: మండలంలోని నర్సాపూర్‌కు చెందిన తుమ్మల మహేందర్‌రెడ్డి ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు.

- **బకాయిదారులకు నోటీసులు జారీ**

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీలో అత్యధిక ఆస్తి పన్ను బకాయిదారులకు శనివారం రామగుండం మండల రెవెన్యూ విభాగం అధికారులు నోటీసులు జారీ చేశారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మొత్తం అత్యధిక పన్ను బకాయిలు ఉన్నవారు 10 మంది ఉండగా అందులో ఐదుగురు యైటింక్లయిన్ కాలనీకి చెందిన వారే ఉన్నట్లు రెవెన్యూ విభాగం అధికారులు పేర్కొన్నారు. వీరిలో ఫణి కళాశాలకు, సదానంద సినిమాహాల్, నరసింహామూర్తి, శివారెడ్డి, పాపయ్యకు చెందిన నిర్మాణాల వద్ద రామగుండం తహసీల్దార్ ఆధ్వర్యంలో నోటీసులు అంటించినట్లు అధికారులు పేర్కొన్నారు.



రామగుండం: పట్టణంలోని పోచమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద మోరీ పైకప్పు కూలిపోయింది. ఓ భారీ వాహనం వెళ్లే క్రమంలో కూలిపోయినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీకి చెందిన మాడిశెట్టి రవి కోరారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి, సీహెచ్.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, రామగుండం, సెల్ 98499 05878

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 97053 46608

ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: రాఖీ కడుతున్న నాయకులు



పాలకుర్తి: యూనివర్సల్ పాఠశాలలో..

యైటింక్లయిన్‌కాలనీ: బీజేపీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో శనివారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. స్థానిక, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు బీజేపీ నాయకులు రాఖీలు కట్టారు. కాలనీ షిర్కె బస్‌స్టాప్, తెలంగాణ చౌరస్తా ఏరియాల్లోని దుకాణదారులకు, షాప్ యజమానులకు రాఖీ కట్టి మిఠాయిలు పంచారు.

పాలకుర్తి: జీడీనగర్‌లోని యూనివర్సల్, బసంత్‌నగర్‌లోని ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో శనివారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వృక్ష రక్షాబంధన్

రామగిరి: మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో శనివారం వృక్ష రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. జీవశాస్త్రం ఉపాధ్యాయుడు గసిగంటి దేవేందర్ పర్యవేక్షణలో విద్యార్థులు పాఠశాలలో మొక్కలు నాటి వాటికి రాఖీ కట్టారు. కల్వచర్లలోని కృష్ణవేణి, ప్రగతి పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.



పెద్దపల్లిరూరల్: గాయత్రీ కళాశాలలో..



రామగిరి: మొక్కకు రాఖీ కడుతున్న విద్యార్థులు

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

గోదావరిఖనిటౌన్: గంజాయి రహిత ప్రాంతంగా గోదావరిఖని పట్టణాన్ని నిర్మిద్దామని ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందాల శైలజ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) జిల్లా కార్యదర్శి సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గాంధీ విగ్రహం ఆవరణలో పోస్టర్లు ఆవిష్కరించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఎంతో మంది యువత గంజాయికి బానిసలుగా మారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతీఒక్కరు రావాలని వారు కోరారు. ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు గోసిక ప్రకాశ్, నాయకులు ఆసంపల్లి రవీందర్, ప్రదీప్, లింగస్వామి, షాన్వాస్, శ్రీనివాస్, వరలక్ష్మి, శ్రీలత, రజిత, మహేందర్, సంతోష్, తిలక్, మురళి, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సురేశ్, నాయకులు కృష్ణ, శివకుమార్, సూర్య పాల్గొన్నారు.

28, 29, 30 తేదీల్లో ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

జ్యోతినగర్: ఉమ్మడి రామగుండం జోనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడలు ఈనెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రాజయ్య శనివారం తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల స్థాయి క్రీడలు జోన్ కన్వీనర్, మండల కన్వీనర్లు నిర్వహిస్తారన్నారు. 24వ తేదీలోగా మండల స్థాయి క్రీడలు నిర్వహించుకోవాలని, అనంతరం జోన్ క్రీడలు 28న అండర్ -14, 17, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 29న అండర్-14, 17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 30న అన్నిగ్రూపుల వారికి అథ్లెటిక్స్ నిర్వహిస్తామన్నారు. ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మణ్, శోభారాణి, సోమశేఖర్, జావిద్, ప్రకాశ్, ఖాజాబీ, రాజేశ్వరి, శ్రీనివాస్, మాధవి పాల్గొన్నారు.

రైతులకు పవర్ స్ప్రేయర్లు అందజేత

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కాట్నపల్లిలో తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి మనోజ్‌గౌడ్ రైతులకు శనివారం డబుల్ బ్యాటరీ పవర్ స్ప్రేయర్లను అందజేశారు.

ఆలయంలో అన్నదానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం రింగ్‌రోడ్ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు గోపినాథ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఎస్‌వీఎస్ బేకరి నిర్వాహకులు రమేశ్ అన్నదానం చేశారు. సురేందర్, ప్రసాద్, కార్తీక్, శంకర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీపీసీ సహకారం

జ్యోతినగర్: బాలికల ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీపీసీ రామగుండం సంస్థ సహకారం అందిస్తుందని ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్ అన్నారు. టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలు వ్యక్తిగత ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం స్కూల్ బాలికల కోసం రెండు శానిటరీ నాప్‌కిన్స్ డిస్పోసబుల్ ఇన్సినరేటర్ మెషీన్స్ అందించారు. కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి ఉపాధ్యక్షురాలు జ్యోత్స్న త్రిపాఠి, సుచితా కుమార్, రూపా సింగరాయ్, ఆర్తి, హెచ్‌ఆర్ అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జయరాజ్ పాల్గొన్నారు.

జూనియర్ లైన్‌మెన్‌లకు పదోన్నతి పత్రాలు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ పరిధిలోని ఈస్ట్, వెస్ట్ జోన్‌లలోని మార్కండేయకాలనీ, పీజీ సెంటర్ సెక్షన్లలో జూనియర్ లైన్‌మెన్‌లుగా పని చేస్తున్న వారు అసిస్టెంట్ లైన్‌మెన్‌లుగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన వారికి అధికారులు శనివారం పదోన్నతి పత్రాలు అందజేశారు. ఏడీఈ అడిచర్ల శ్రీనివాస్, ఏఈ ఎస్.హరీశ్, మహిపాల్‌రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా: 9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : సర్వర్ - 6281694028
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899